# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 31 జూలై 2025 | ■ 12 పేజీలు


12





ఆసిఫాబాద్ అడవుల్లో

## అరుదైన మొక్కలు

■ డ్రోసెరా బర్మనీ రకం వృక్ష జాతికి చెందిన మొక్కగా గుర్తించిన వృక్ష శాస్త్ర నిపుణులు

■ వేంపల్లి అడవుల్లో అరుదైన పుట్టగొడుగులు..

12



# సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్టు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ సైబర్ నేరగాళ్ళ గుట్టు రట్టు ■ 250 సిమ్‌కార్డులతో ప్రత్యేక డివైజ్ ■ ఏపీ నుంచి సిమ్‌ల కొనుగోలు ■ కాంబోడియా దేశం నుంచి సూచనలు

■ మంచిర్యాల జిల్లా జన్నారం కేంద్రంగా కార్యకలాపాలు కిష్టాపూర్ వాసి ప్రమేయంతో ■ వంద కోట్లకుపైగా సైబర్ క్రైం ■ వివరాలు వెల్లడించిన డీసీపీ భాస్కర్

మంచిర్యాల జిల్లా జన్నారంలో భారీ సైబర్ క్రైంకు పాల్పడుతున్న ముఠాలోని నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం డీసీపీ భాస్కర్ వెల్లడించారు. మంచిర్యాల, రామగుండం పోలీసు కమిషనర్, టీజీసీఎస్‌బీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ రామగుండం పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి సైబర్ ఫైనాన్షియల్ ఫ్రాడ్ సెంట ర్‌ను పట్టుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యాండ్రపు కామేశ్, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బాపు బాపయ్య, బాపు మధూకర్, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన బొట్ల రాజేశ్, ఆంధ్రప్రదేశ్‌కు వేదాంతపూర గ్రామానికి చెందిన సాయిక్రిష్ణ అలియాస్ జాక్ కలిసి మంచిర్యాల జిల్లా జన్నారంలో ఒక ప్రత్యేక డివైజ్ ద్వారా 250 సిమ్‌లతో ప్రత్యేక సెటప్‌ను బోడ ప్రభాకర్ ఇంట్లో ఏర్పాటు చేసుకున్నారు. 45 రోజుల నుంచి రోజుకు 12వేల మందికి చొప్పున కాల్స్ చేస్తూ సైబర్ క్రైంకు పాల్పడ్డారు.

10



జీవో 49 రద్దుకు

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి

■ టైగర్ జోన్ ఏర్పాటుపై పార్లమెంట్‌లో చర్చ

■ 339 గ్రామాల తరలింపుపై ప్రజల ఆందోళన

■ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం

■ టైగర్ జోన్‌పై స్పష్టత రాక ఆదివాసీల ఆందోళన

■ పార్లమెంట్‌లో గళం విప్పిన ఆదిలాబాద్ ఎంపీ నగేశ్

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ప్రాంతాల్లోని 339 గ్రామాలను టైగర్ రిజర్వుగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 49ను రద్దు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. విషయాన్ని బుధవారం ఆయన పార్లమెంట్ సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్థానిక గిరిజనులు, గిరిజనేతరుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. ఈ నిరసనల కారణంగా తెలంగాణ ప్రభుత్వం జీవో అమలును తాత్కాలికంగా నిలిపివేసిం దని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోకుండా, ఈ జీవో కేంద్రం జారీ చేసిందని తప్పుదారి పట్టించేం దుకు ప్రయత్నం చేస్తుందన్నారు. బాధిత గ్రామాల ప్రజల హక్కులు, జీవనోపాధిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి జీవోను పూర్తిగా ఉపసంహరిం చుకునేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

12



## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డులే ప్రామాణికం

■ రేషన్ కార్డుల పంపిణీ ■ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు అవుతుందని ఖానాపూర్ ఎమ్మెలే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం దస్తురాబాద్ మండలంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు చేయడంతో చాలా జాప్యం జరిగిందని కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క టిగా ప్రతీ పథకం పేదల కోసం అమలు చేస్తామన్నారు.

విద్యార్థిని కుటుంబానికి 11

## న్యాయం చేయాలి

■ రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని

కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల డిమాండ్

■ మిమ్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

■ ఇరువర్గాల చర్చలతో ఆందోళన విరమణ





టీబీజీకేఎస్‌కు

## పూర్వ వైభవం తెస్తాం

■ మాజీ మంత్రి, టీబీజీకేఎస్

ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్

■ కేటీఆర్ నేతృత్వంలో ప్రక్షాళన..

■ త్వరలో సింగరేణి నాయకులు,

కార్మికులతో కేటీఆర్ సమావేశం

రిమ్స్‌లో విషాదం..

## వైద్య విద్యార్థి ఆత్మహత్య

■ హాస్టల్ గదిలో ఉరి వేసుకున్న రాజస్థాన్ మెడికో

■ విషాదంలో తోటి విద్యార్థులు ■ కన్నీరు పెట్టిన విద్యార్థులు

■ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

■ ఆత్మహత్యపై కమిటీతో విచారణ ■ రిమ్స్ డైరెక్టర్ జైసింగ్

■ విద్యార్థిఆత్మహత్య బాధాకరం ■ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన సాహిల్ చౌదరి (19) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం గదిలో ఒక్కడే ఉన్న సాహిల్ చౌదరి తన గదిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

వివరాలు 11లో



# నూతన రేషన్ కార్డులతో పేదల ఆర్థికాభివృద్ధికి దోహదం



- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వస్తాయి
- అర్హులైన వారికి అందిరికి ప్రభుత్వ పథకాలు
- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..





**దస్తురాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు అవుతుందని ఖానాపూర్ ఎమ్మెలే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు చేయడంతో చాలా జాప్యం జరి గిందని కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క టిగా ప్రతీ పథకం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తామ న్నారు. ఈకార్డుతో ఒక్కొక్కరికి నెలకు 6కిలోల సన్న బియ్యం అందజేస్తామని లబ్ధిదారులు తీసుకోవాలన్నారు. ప్రతీ సంక్షేమ పథకం నేరుగా అందుతుందని ఎక్కడా ఒక్క పైసా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 10 సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవే రిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబి య్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీట న్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు పేద ప్రజలకు ఆర్థికంగా ఎదగ డానికి సహకరిస్తాయన్నారు. రేషన్ కార్డు అనేది అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణిక గుర్తింపు అని అన్నారు. నూతన కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణ మాఫీ, పింఛన్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల నుంచి పేదలు లబ్ది పొందవచ్చని తెలిపారు. దస్తురాబాద్ మండలానికి 1352 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని, కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్చి నట్లు పేర్కొన్నారు. గతంలో వివాహితులు, పుట్టినపిల్లలకు కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇకపై ఎవరికైనా రేషన్ కార్డు అవసరమైతే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మంజూరైన కార్డులను ఇంటి వరకు అధికారులే చేర్చుతారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, మండల ప్రత్యేక అధికారి నాగవర్ధన్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ విశ్వంబర్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు ఉంటాయని టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని విజయ బస్తీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో పోలీసులు సోదాలు నిర్వహించి సరైన పత్రాలు లేని 27 వాహనాలను సీజ్ చేశారు. నేటి సమాజంలో మత్తు పదార్థాల వినియోగం తీవ్రంగా పెరిగిందన్నారు. వాటికి బానిసలైన యువత మత్తు మాయలో అనేక నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడానికే కార్డెన్ సెర్చ్ నిర్వహి స్తున్నట్లు ఇందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. రూరల్ సీఐ కుమార స్వామి, ఎస్ఐలు సాగర్, సురేష్, సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత






**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్‌తో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ ఏర్పాటు చేసే వారు సంబంధిత మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ / జాతీయ రహదారుల శాఖ అనుమతి పొంది రహదారులు, పైపైన్లు దెబ్బతినకుండా పనులు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను చెన్నూర్లోని గోశాలకు తరలించాలని, మంచిర్యాలలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉ ల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని, ఈ సంవత్సరం జిల్లాలో 47 లైసెన్సను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. భవనాలలో సెల్లార్‌ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు - టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహన చోదకులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని జన్నారం, శ్రీరాంపూర్ ఆర్.టి.సి. బస్టాండ్లలో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే ఇండ్లు నిర్మించాలి

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ పిడి వేణుగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను మంజూరైన లబ్ధిదారులు ఆగస్టు 15లోగా పనులు ప్రారంభించాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, కార్తీక్, అసద్, సాహిద్, అశోక్ పాల్గొన్నారు.



## మిమ్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని జూనియర్ మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతురాలు కొత్త పల్లి సహస్ర కుటుంబ సభ్యులు బుధవారం ధర్నాకు దిగారు. వీరికి జిల్లాలోని వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు. లక్షట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సహస్ర జిల్లా కేంద్రంలోని మిమ్స్ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతుంది. మంగళవారం సాయంత్రం కళాశాల మూడవ అంతస్తు నుంచి పడి తీవ్రగాయాల పాలయింది. సహస్రను జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. సహస్ర కుటుంబానికి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. వారికి మద్దతుగా విద్యార్థి సంఘాలు సైతం ఆందోళన నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

హరిహర పుత్ర అయ్యప్ప స్వామీ ఆలయంలో ప్రతి నెల చివరివారం నిర్వహించే మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వేరగడె గోవింద్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పూజారి నగేష్ శర్మ స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి నెలచివరి బుధవారం అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.



# రేషన్ బియ్యం విక్రయిస్తే కార్డు రద్దు చేస్తాం

- సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి
- ఇచ్చోడ, బోథ్ మండలాల్లో రేషన్ కార్డుల పంపిణీ
- కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, జూలై 30 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ, బోథ్ మండలంలోని రైతు వేదికల్లో బుధవారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజకవర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్ది దారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు ఇచ్చోడ 152, సిరికొండ 61. మొత్తం 213 బోథ్ 73, నెరడిగొండ 35, సొనాల 104 , మొత్తం 212 లబ్దిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల



నర్సయ్య, ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్, గంగారెడ్డిలు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, సుభాష్ చందర్, ఎంపిడిఓ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో క్రయానికి మహిళా సంఘాల ఉత్పత్తులు

### కలెక్టరేట్‌లో స్టాల్స్ ఏర్పాటు

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ లో మహిళ సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన తినుబండారాలు, వస్తువులను బుధవారం అమ్మకానికి స్టాల్స్ ఏర్పాటు చేశారు. మహిళలు తయారుచేసిన పచ్చళ్ళు, మిల్లెట్ బిస్కెట్స్, మల్టీ గ్రైన్ స్వీట్ అండ్ హార్ట్, తేనె, పిండి వంటకాలు, క్యారీ బ్యాగులు డెమో ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు స్టాల్స్‌ను ఆసక్తిగా సందర్శించారు. 500 గ్రాముల తేనె 300 రూపాయలు, మామిడి, నిమ్మ, చింతకాయ, ఉసరి, టమాటపచ్చళ్ళు 400 రూపాయలకు కేజీ కాగా చికెన్ పచ్చడి 1200 రూపాయలకు విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మిల్లెట్ బిస్కెట్ ?100, మల్టీ గ్రీన్ (స్వీట్) కేజీ 200 రూపాయలు,మల్టీ గ్రీన్ హాట్ కేజీ 150 రూపాయలకు విక్రయిస్తున్నారు. వీటితో పాటు పిండి వంటకాలు చేపడుతున్నారు. స్టాల్స్ ఐదు రోజులపాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన



**ముథోల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో నూతన శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొ న్నారు. ఆలయ కమిటీ వారు వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. ఆలయం లోపల అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలు మహాదేవుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ

**లబ్ధిదారులకు రేషన్ కార్డులు - ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన దిలావర్‌పూర్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 12 గ్రామ పంచాయతీలకు చెందిన 588 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేషన్ కార్డు లేని అర్హులందరూ రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నా కళ్యాణి, నాయకులు రావుల రాంనాథ్, తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, నాయకులు ముత్యం రెడ్డి, చంద్రకాంత్, వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, శైలేష్, విక్రమ్, మధుకర్, మల్లేష్, అచ్యుత్ రావ్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించే



హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, నాయకులు ముత్యం రెడ్డి, చంద్రకాంత్ వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, శైలేష్ తో పాటు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.



## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనందించాలి

**ఖానాపూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యా సంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ భవిత కేంద్రంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరి

**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ ఆధార్ అనేది అవసరమని, ఆధార్ లేని వారిని గుర్తించి, వీలైనంత త్వరగా వారి నమోదు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పత్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని, విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ లేని పిల్లల వివరాలు సేకరించి వారికి కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. శిశువులు పుట్టిన వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలు తల్లిదండ్రులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి, ఆధార్ కోసం నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. మారుమూల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అధిక జనాభా కలిగిన పంచాయతీలను గుర్తించి ఆధార్ కేంద్రాలను




పెంచాలని సూచించారు. బ్యాంకుల్లో ఆధార్ కేంద్రాల విస్తరణపై దృష్టి సారించాలని తెలిపారు. నూతన ఆధార్ కార్డులు మాత్రమే కాదు, ఇప్పటికే ఉన్న కార్డుల వివరాలు సరిగ్గా ఉండేలా అప్డేట్ చేసుకోవడం కూడా అవసరం. త్వరలోనే నియోజకవర్గస్థాయిలో మెగా ఆధార్ సహాయక శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆధార్ జారీ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని, అప్డేట్ లేదా జారీ కొరకు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ శోభన్, రామ్ గోపాల్ పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ
# పనులు త్వరగా పూర్తి చేయాలి

- నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి
- నకిలీ, నిషేధిత విత్తనాలు విక్రయిస్తే చర్యలు
- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**భీమారం, జూలై 30 (ప్రభాత సమాచారం)**

భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. బుధవారం పీహెచ్సీ నిర్మాణ పనులను ఎంపీడీవో మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పీహెచ్సీ నిర్మాణాన్ని చేపట్టామన్నారు.

**పాఠశాల తనిఖీ..**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్.ఐ. శ్వేతతో కలిసి కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగు నీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని,





పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలన్నారు.

**ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ..**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి స్టాకు నిల్వలు, ధరల పట్టిక, రశీదు పుస్తకాలను కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డి.సి.ఎం.ఎస్. రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు నాయక్, తహసిల్దార్ సదానందంనలతో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిసరాలు, ఆహార నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు.

# నేటి నుంచి 'ఆకాంక్ష హ్యాట్' హస్తకళల ప్రదర్శన

### నిర్మల్ జిల్ల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నేటి నుంచి "ఆకాంక్ష హ్యాట్" పేరుతో హస్తకళల ప్రదర్శన, కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ ఆకాంక్ష హ్యాట్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆగస్టు 4వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించనున్నారని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్, ఖానాపూర్ శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర విశిష్ట అతిథులు హాజరవుతారని చెప్పారు. గతంలో పెంబి మండలంలో నిర్వహించిన నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ సేవలకు గాను జాతీయ స్థాయిలో కాంస్య పతకం లభించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీనిని పురస్కరించుకుని రేపటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంస్య పతక విజేతలైన పెంబి మండల అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక మహిళలు. ఇతర ఫ్రంట్‌లైన్ సిబ్బందిని జిల్లా స్థాయిలో సన్మానించనున్నట్లు వెల్లడించారు. ఈ ఘనత జిల్లాకు గర్వకారణమని, వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో జరగబోయే ప్రశంసా కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతూ, ప్రజలు హస్తకళల ప్రదర్శనను ప్రోత్సహించాలన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల
# పరిష్కారానికి కృషి

### గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గిరిజన శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆదిశగా తమ సంఘం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భద్రాచలంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన పలువురికి అవకాశం రావడంపై అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్, కోశాధికారి కుడ్మేత అనంత్, పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, జిల్లా కార్యదర్శులు కుమురం మాధవరావ్, వెడ్మ యస్వంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని గనిలోకి దిగిన డిఎంఎస్

**మందమర్రి, జూలై 30 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియా శాంతిఖని భూగర్భగనిని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ నాగేశ్వరరావు సందర్శించారు. బుధవారం గనిలో దిగి పని స్థలాలు, రక్షణ చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదరహిత సింగరేణి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన సూచించారు. బొగ్గు ఉత్పత్తి యాగంలో ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



### ఇందిరమ్మ సంబరాల పేరుతో
# మహిళలకు అవమానం

**బెల్లంపల్లి, జూలై 30 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి సంబరాలు అంటూ సభలు పెట్టి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణం అని బీఆర్ఎస్ మహిళా నాయకులు విమర్శించారు. బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు మాసాడి శ్రీదేవి మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం జరిపిన బెల్లంపల్లి నియోజకవర్గ ఇందిరా మహిళ శక్తి సంబరాలు కార్యక్రమంలో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వకుండా వెనుక వరుసలో కూర్చోబెట్టడం దారుణం అన్నారు. మహిళల కార్యక్రమంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 23 గ్రామ మహిళ సమైక్య




భవనాలు, ఐదు మండల మహిళా సమైక్య భవనాలు సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. వాటికీ సంబంధించిన ప్రొసీడింగ్ సైతం రాగా అట్టి నిధులను వేరే పనులకు కేటాయించారని ఆరోపించారు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వంలో మహిళలకు పదవులు ఇవ్వడంలో ఆలస్యం చేయడం దేనికి నిదర్శనమని అన్నారు. మహిళలంటే ఉన్న చిన్నచూపుతోనే ఇంతవరకు పదవి భర్తీ చేయలేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వంటా వార్పు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జడ్పిటిసి,ఎంపీటీసీ లు రమాదేవి,శ్యామల, దుర్గం మంగ, గోమాస స్వాతి, దూట స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక చేరికలే లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంప్

## యూబీఐ కరీంనగర్ రేంజ్ మేనేజర్ అపర్ణారెడ్డి

**మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ఆర్థిక చేరికలు లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో స్యాచురేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. బుధవారం హాజీపూర్ మండలంలోని గుడిపేట రైతు వేదికలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డి.ఎఫ్.ఎస్.) ఆదేశా ల ప్రకారం ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంపులను దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, అర్హులైన వారు భీమా పథకాలలో చేరాలని, ఉపాధిహామీ పథకం కార్మికులకు ప్రధానమంత్రి ఎస్.బి.వై. భీమా చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవడానికి అవకాశం కల్పిస్తున్నామని యూబీ ఐ కరీంనగర్ రేంజ్ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. ఈ ఖాతాల తో ఎ.టి.ఎం.ల ద్వారా రూ. 2 లక్షల ప్రమాధ భీమా, పి.ఎం. ఎస్.బి.వై. లో రూ. 20 వార్షిక ప్రీమియంతో ప్రమాద మరణానికి రూ. 2 లక్షల భీమా, పి.ఎం.జె.జె.బి.వై.లో రూ. 436 వార్షిక ప్రీమియంతో సహజ మరణానికి రూ. 2 లక్షల భీమా, ఎ.పి.వై. నెలవారి పెన్షన్ పథకంలో నెలకు వెయ్యి నుంచి 5 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చున్నారు. ఆర్.బి.ఐ. మార్గదర్శకాల ప్రకారం ప్రతి 2, 8, 10 సంవత్సరాలకు కె.వై.సి. అప్డేట్ చేసుకోవాలని, బి.సి. పాయింట్లు, బ్యాం క్ శాఖలు, ఎ.టి.ఎం., ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్మ్-కె.వై.సి. చేసుకోవచ్చున్నారు.

**సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలి....**

డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రత అవసరమని యూబీఐ కరీంనగర్ రేంజ్ మేనేజర్ అపర్ణారెడ్డి అన్నారు. బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత ఓ.టి.పి., పాస్వర్డ్, ఎ.టి.ఎం. పిన్ ఎవరితో పంచుకోవద్దన్నారు. రైతులకు, వ్యాపారులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



## మహారాష్ట్ర నుంచి వచ్చిన వారికి
# ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దు

**నార్నూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన బీసీలకు ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వద్దని బీజేపీ మండల అధ్యక్షుడు రాథోడ్ బిక్షపతి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాడి రాజలింగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు సరిహద్దు ప్రాంతమైన మహారాష్ట్రలో బీసీలుగా ఉన్న కొందరు నార్నూర్ మండలంలో నివాసం ఉంటున్నారని, వారు లంబాడీలుగా చలామణి అవుతూ ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని ఆరోపించారు. దీంతో వారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ ఉద్యోగాలను పొందుతున్నారు అన్నారు. నార్నూర్ మండలంలో 1950 నుంచి నివాసం ఉన్న వారికే ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు అందించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు భారత్, సంతోష్, ప్రకాష్, శ్రీధర్, ధర్మ రక్షక్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

**నార్నూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా అధికారులకు సూచించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేపట్టిన నాణ్యత గురించి హౌసింగ్ ఏఈ దుర్గం శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతతో పాటు నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఆమె వెంట ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్, పంచాయతీ కార్యదర్శి మూతిరాం, టెక్నికల్ అసిస్టెంట్ జాదో సచిన్ తదితరులున్నారు.



# బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలి




## నిర్మల్ జిల్లా ఎస్పీ ఎస్పీ జానకి షర్మిల

**ముథోల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

బాధితులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 10 అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పలు కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం గతంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకునీ వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## బెల్లంపల్లి సీఈఓలో స్పాట్ కౌన్సిలింగ్

**బెల్లంపల్లి, జూలై 30 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల సీఈఓ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల కోసం గురువారం కళాశాల ఆవరణలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆగిడి విజయసాగర్ బుధవారం తెలిపారు. ఉదయం 9: 00 నుంచి మధ్యాహ్నం 1: 00 వరకు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఎంపీసీలో 10, బైపీసీలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

## కాసిపేట గురుకులంలో...

**కాసిపేట, జూలై 30 (ప్రభాత సమాచారం)**



కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల కోసం గురువారం కళాశాల ఆవరణలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ బుధవారం తెలిపారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. మార్చి 2025 లో రెగ్యులర్ గా ఉత్తీర్ణులై 70 శాతం మార్కులు పైన ఉన్న విద్యార్థులు హాజరుకావాలని వెల్లడించారు.

## పాలిటెక్నిక్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

**ఉట్నూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**



ఉట్నూర్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ (జీఎంఆర్) పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ యాకుబ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాల్టెకిడి ఆవరణలోని బాలుర జీఎంఆర్ కాలేజీలో డీపీఈఈ (42 ఖాళీలు), డీఎంఈ (56 ఖాళీలు) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

## కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

**బెజ్జూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**



బెజ్జూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారిని జి. అరుణ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ లో 10 సీట్లు, ఎం. పి హెచ్ డబ్ల్యు లో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థినిలు తల్లిదండ్రులు సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్ నెంబర్ 93980 98253, 99852 74136 సంప్రదించాలని సూచించారు.

# అటవీ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ ప్రాంత అభివృద్ధికి మంజూరైన పనులు, లభించిన అటవీ అనుమతులు, చేపట్టిన పనుల పురోగతిని అధికారుల వద్ద నుండి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, తండాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అయా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల అటవీ, ఆర్అండ్‌బి అధికారులు సంయుక్తంగా సర్వేలు నిర్వహించాలని పేర్కొన్నారు. నిర్మాణ పనుల కోసం సంబంధిత అటవీ అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. పునరావాస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల నగదు, భూములు తదితర పరిహారాలు అందజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి



తాండూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బలహీన పేద రైతులు సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం పోడు రైతులతో కలిసి తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, పోడు భూముల రైతులు మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పలు రకాల చట్టాలను తీసుకొస్తున్నా కిందిస్థాయిలో పేద రైతులకు న్యాయం జరగడం లేదని, పోడు భూముల విషయంలో పట్టాలిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భరత్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహీధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, దుర్గ చరణ్, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, బూత్ అధ్యక్షుడు అరికెల శంకర్, రైతులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయంపై ఆందోళన

కన్నెపల్లి, జూలై 30 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం కేంద్రంలో విద్యుత్ అంతరాయంపై అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గ్రామస్తులు ఆందోళన దిగారు. బుధవారం కన్నెపల్లి సబ్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి విద్యుత్ అధికారుల తీరుపై నిరసన తెలిపారు. విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ అధికారుల తీరుతో అష్టకష్టాలు పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయినప్పుడు అధికారులు కనీస స్పందన లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై విసిగిపోయి ధర్నా చేయక తప్పడం లేదని గ్రామస్తులు తెలిపారు.

## అంగన్ వాడీ కేంద్రం తనిఖీ




మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ-3 అంగన్ వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా సంక్షేమ అధికారి, ఐసీడీఎస్ పీడీ రౌఫ్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రంలో హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించి.. చిన్నారులకు, లబ్ధిదారులకు అందిస్తున్న పోషకాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు అంగన్ వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మ, ఏఎన్ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

నార్నూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని తహసీల్దార్ జాడి రాజలింగం అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఐకెపి ఏపీఎం మైసా రమేష్‌కు వీడ్కోలును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు, పదవీ విరమణలు సహజమేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడు ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం కార్యాలయం సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు కలిసి ఏపీఎంను శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో డీపీఎం జ్ఞానేశ్వర్, ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్, సీసీలు కాంబ్లే సంతోష్, రాథోడ్ సంతోష్, రేవయ్య, శ్రీరామ్, సత్య శీల, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.



## జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



కాసిపేట, జూలై 30 (ప్రభాత సమాచారం)
జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్ నాయక్ సూచించారు. మంచిర్యాల జిల్లా కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగుల రిజిస్టర్, ల్యాబ్, వార్డు, మెడిసిన్ స్టాక్, శానిటేషన్ పరిస్థితులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన పర్యవేక్షణ, నియమిత వైద్య సేవలు, జ్వరాల నివారణ కోసం ప్రతి సిబ్బంది తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన పెంచేందుకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మామిడిగూడ గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిని శ్రీదివ్య, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు సరోజ, యశోద, ల్యాబ్ టెక్నిషన్ గోపి, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

## ఏటీసీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి, జూలై 30 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఏటీసీ గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐల స్థానంలో అత్యాధునిక సాంకేతిక శిక్షణ సంస్థలను(ఎటిసి) టాటా టెక్నాలజీస్ సహకారంతో ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏటీసీల ద్వారా యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించి నైపుణ్యం గల శిక్షకులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏటీసీలలో చేరి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని స్వయం ఉపాధి పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ దేవానంద్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పెన్షన్ల కోసం పడిగాపులు



ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)
చేయూత పథకం కింద అందిస్తున్న పింఛన్ల పంపిణీలో ఫేస్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) నిబంధనతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు వద్ద దివ్యాంగ, వితంతు, వృద్ధాప్య, తదితర పెన్షన్‌దారులు బుధవారం గంటల కొద్ది పడిగాపులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వం పింఛన్ పంపిణీలో చేయూత యాప్‌లో ముఖ గుర్తింపు తప్పని సరి చేసింది. దీంతో పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నది. గతంలో వేలిముద్రల ఆధారంగా అధికారులు పెన్షన్ పంపిణీ చేసేవారు. అందులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల నుంచి ముఖ గుర్తింపు ఆధారంగా పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. దీంతో పెన్షన్‌దారులు గంటల పాటు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు సిబ్బంది ప్రతి నెల పెన్షన్ డబ్బులు పంపిణీ చేస్తున్నారు. సంబంధిత శాఖాధికారులు పోస్టాఫీసు సిబ్బందికి ట్యాబ్‌లు పంపిణీ చేయలేదు. దీంతో సిబ్బంది మొబైల్‌లోనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధిదారుల ఫొటోలను అప్‌లోడ్ చేసి పెన్షన్ చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చేయూత యాప్‌లో ఫొటో అప్‌లోడ్ సందర్భంలో కొంత మంది పెన్షన్ దారుల ఆధార్ కార్డు అప్‌డేట్ లేక పోవడంతో వారి వివరాలను యాప్‌లో తీసుకోవడం లేదు. దీంతో పెన్షన్ దారులు వెనుతిరిగి పోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. పోస్టాఫీసు వద్ద ఇరుకు సందులో కౌంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని పెన్షన్‌దారులు కోరుతున్నారు. ఈ విషయమై సబ్ పోస్టు మాస్టర్ అవినాష్‌కుమార్‌ను వివరణ కోరగా యాప్‌లో వివరాల నమోదు చేయడంతో ఆలస్యమవుతున్నదని తెలిపారు.



## సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

### సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

బెజ్జూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)
బెజ్జూరు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవని ఆశ్రమ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని పెచ్చులు ఊడి పడుతున్నాయని ప్రమాదం పొంచి ఉందని సిబ్బంది తెలిపారు. తరగతి గదులను వంటగదిని భోజనశాలను స్టోర్ రూంను, ఆహార ధాన్యాలను కూరగాయలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలను రాతపూర్వకంగా తెలియచేయాలని ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ సునీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)
మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి సీతక్కకు జిల్లా జడ్పీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లాలోని పలు గ్రామపంచాయతీలలో గత ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయల పనులు చేయడం జరిగిందన్నారు. ఆ బిల్లులు రాక పలువురు మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే ఈ విషయంలో న్యాయం చేయాలన్నారు.





# మహిళా శ్రేయస్సుకు పెద్దపీట

- మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలి
- వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలి..
- మహిళా శక్తిత క్యాంటీన్ల ద్వారా మొబైల్ ఫిష్ వ్యాపారం విజయవంతంగా నిర్వహిస్తున్నారు..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిథ్యాన్ని ప్రోత్స హిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధ వారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మంది రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వ ర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల లో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వాములను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరు గుతుందని, దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలి పారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూర్కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో పత్తితో పాటు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని, తద్వారా ఎకరానికి 1 లక్ష రూపాయల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని, అందుకు అవసరమైన విత్తనాలను ఉపాధిహామీ పథకం నర్సరీలో మొక్కలుగా పెంచాలని తెలిపారు. జిల్లాలో మరో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. మొబైల్ ఫిష్ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, భీమారం, బెల్లంపల్లి మండలాలకు 2 మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహించేందుకు మందమర్రి మండలానికి మంజూరు చేయడం జరిగిందని, అనువైన స్థలాన్ని కేటా యించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లీటర్కు 2.5 రూపాయల వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లలో పరీక్షలకు హాజరయ్యేలా అవగాహన కల్పిం చడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, రాజీవ్ యువ వికాసం పథకంలో వాహనం తీసుకొని ఆసక్తి గల మహి ళలు డ్రైవింగ్ శిక్షణ పొందాలని, మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి బజార్లో మార్చి మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు బ్రాండింగ్ విక్రయించాలని తెలిపారు. మహిళలు వ్యక్తిగతంగా చేసే పెద్ద వ్యాపారాలపై వచ్చే ఆదాయం నుండి కొంత శాతం జిల్లా / మండల సమాఖ్యకు అందించాలని, ఆ కమీషన్ను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు వినియోగిం చాలని తెలిపారు. దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మరొక ప్లాంట్కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహి స్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తాం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్





**బెజ్జూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

అర్హత కలిగిన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తా మని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెజ్జూర్, పెంచికల్పేట్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో నూతన రేషన్ కార్డులు, సవరించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలనా కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు అందజేస్తామని, రేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెజ్జూర్ మండలానికి 32 నూతన రేషన్ కార్డులు జారీ, 985 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కా ర్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజావాణి కార్యక్రమంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు వచ్చేవని, అర్హత కలిగి ఇంకా రేషన్ కార్డులు రానివారు, కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులను చేర్చేందుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి అర్హులైన వారికి కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్ రావు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పట్టుబడ్డ వాహనాల వేలం పాట

**లక్షెట్టిపేట, జూలై 30 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఎక్సైజ్ శాఖలో పట్టుబడ్డ వాహనాల వేలం పాటను బుధవారం మంచిర్యాల ఎక్సైజ్ సూపరిడెంట్ నం దగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరిడెంట్ నందగోపాల్ మాట్లాడుతూ... 14 వాహనాలకు ప్రభుత్వ మద్దతు ధర 90 వేలకు గాను ఎక్సైజ్ వేలంలో ముప్పై అయిదు వేల రూపాయలు అధికంగా పాట పాడి ఒక లక్ష ఈరవై ఐదు వేలకు 14 వాహనాలు వేలం పాట పాడి తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సమ్మయ్య, ఎస్ఐ మౌనిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సదర్మార్ట్ నీటి విడుదల

**ఖానాపూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

పంటలనుత ఎండన్వీమని.. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షన ఉంటుందనిత ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మేడంపల్లిలో సదర్మార్ట్ కాలువ నుంచి సాగునీటి విడుదల చేశారు. రైతులు బీడుగా మారిన భూములను పచ్చటి పొలాలుగా మార్చి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అన్నదాతకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. ఎరువులు, విత్తనాల కొరత లేదని, ప్రభుత్వం రైతులను అన్ని విధా లుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు.



# నేడు నిర్మల్‌లో అతిథి ఉపాధ్యాయులకు ఇంటర్వ్యూ

**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని ఎంజెపి గురుకుల పాఠశాల కళాశాల లో విద్యాబోధనకు అతిథి ఉపాధ్యాయుల కోసం కాంట్రాక్ట్ పద్ధతిపై నియామక ప్రక్రియ గురువారం నిర్వహిస్తున్నట్లు ఆర్సిఓ శ్రీధర్ డిసిఓ గీత తెలిపారు. నిర్మల్ ఎంజెపి పాఠశాలలో మ్యాస్ ఫిజిక్స్ ఇంగ్లీష్ కెమిస్ట్రీ ఫిజికల్ సైన్స్ చరిత్ర బోధించే ఉపాధ్యాయ పోస్టులు అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉన్నత పాఠశాల కాలేజీల్లో కాంట్రాక్ట్ పద్ధతిపై బోధిం చేందుకు అర్హులైన అభ్యర్థులు గురువారం నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

# పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలి

**మందమర్రి, జూలై 30 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు మెరు గుపరచాలని ఎంపీడిఓ ఎన్ రాజేశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని వెంకటా పూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య చర్యలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా వర్షం నీరు, డ్రైనేజీ నీరు నిలవ కుండా చూడాలన్నారు. పారిశుద్ధ చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవ న్నారు. గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల ను పర్యవేక్షించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం



ఇల్లు నిర్మించుకుని సొంతింటి కళను సాకారం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండ్రు ప్రశాంత్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ లు పాల్గొన్నారు. మండ లంలోని సారంగపెల్లి గ్రామపంచాయతీలో వృద్ధులు, వితం తువులు, వికలాంగులకు పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా పింఛన్లు పంపిణీ చేయాలని సూచించారు.

# ఏటీసీల ద్వారా విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్లను పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. యువత నూతన సాంకేతిక విద్యలో నైపుణ్యం పెంపొంది చుటకు అవగాహన కల్పించి, ప్రవేశాలు జరిగేలా చూడాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కి తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ఐటిఐల స్థానంలో సాంకేతిక శిక్షణ సంస్థలను టాటా టెక్నాలజీస్ సహకారంతో ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.





# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

### కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి - ఎమ్మెల్యే పాయల్ సమక్షంలో బీజేపీలో చేరిన మాజీ ఎంపీటీసీ

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

10 ఏళ్ళు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సుమారు 18 నెలలుగా పాలన సాగిస్తున్న కాం గ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంను అప్పుల పాలు చేసారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాత్నాల మండలం జామిని గ్రామ మాజీ ఎంపీటీసీ రేణుక బాయితో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈమేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, పానాది రోడ్ల నిర్మాణాలు, అంగన్వాడీ భవనాలు, చివరికి స్మశాన వాటికల నిర్మాణాలు సైతం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు చేరవేయడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చే అభ్యర్థులను గెలిపించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదిలాబాద్‌లో ఎయిర్పోర్ట్ ఏర్పాటు తోపాటు ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**కాగజ్‌నగర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీఓ కోట ప్రసాద్ బుధవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యంగా అందించాలని సూచించారు. గత 8 నెలలుగా గణిత ఉపాధ్యాయుడు సెలవులో ఉన్న నేపథ్యంలో గణిత బోధనకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. ప్రధానోపాధ్యాయులు గంగారాం, ఉపాధ్యాయులు, కార్యదర్శి సుమలత పాల్గొన్నారు.

## 'సర్వేయర్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలి'

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 27న నిర్వహించిన ఎల్ఎస్ఎస్ థియరీ, ప్లాటింగ్ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లోపాలపై ట్రెయినీ సర్వేయర్లు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా బుధవారంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్రశ్న పత్రాల్లో లోపాలు ఉన్నాయని, స్పష్టంగా అంకెలు కనిపించలేదని దీంతో పరీక్ష సరిగ్గా రాయలేకపోయామని వాపోయారు. పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.



# పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు

**నిర్మల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

'బాల కార్మిక రహిత తెలంగాణకు బాటలు వేద్దాం పిల్లల్ని పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం' పోస్టర్ రోలర్ సొసైటీ నిర్వాహకులు జున్ను అనిల్ తెలిపారు. బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. బడి ఈడు పిల్లల్ని పనిలో పెట్టుకుంటే బాల కార్మిక నిషేధ నియంత్రణ చట్టం 2016 ప్రకారం పిల్లల్ని పనిలో పెట్టుకుంటే మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష లేదా రూ 20,000 నుండి 50 వేల వరకు జరిమానా లేదా రెండు విధించవచ్చు. ఇంటి పనుల కొరకు పిల్లలను నిర్బంధంలో ఉంచడం హక్కుల ఉల్లంఘన అవుతుంది. అంతేగాక వెట్టిచాకరీ నిర్మూలన చట్టం 1976 ప్రకారం కూడా శిక్షార్హులు




రులు బాలల సంక్షేమ సమితి సభ్యులు ఎల్. సైమన్సుందర్, జన్ను అనిల్, సల్ల శ్రీలత, పేర్కొన్నారు. కార్యక్రమంలో పోస్టర్ విడుదల చేశారు. విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు హారిక, రజిత, అనురాధ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, రాజకుమార్, పద్మ, శ్రీదేవి, సుప్రియ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలి



**జైపూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ సూచించారు. బుధవారం మండలంలోని ఇందారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రంను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. రోజూ ఉప కేంద్రాల పరిధిలో ఓపీ సేవలు అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, రోజువారీగా గ్రామాల్లో ఓపీ సేవలందించాలన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ వైద్య సేవలందించడమే కాకుండా రిజిస్టర్‌లు, మందుల నిల్వలు, రోజువారీ ఓపీ రిజిష్టర్లు, శిశు సంరక్షణ నమోదు, టీకాల రిజిష్టర్లను నిర్వహించాలని సూచించారు. 102 అంబులెన్స్ ద్వారా గర్భిణులను తరలించి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కుందారం వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య, వెంకటేశ్వర్, సూపర్‌వైజర్ జ్యోతి, కృష్ణవేణి, పద్మ, కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## బాలశక్తితో పిల్లలకు మేలు

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

సోన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల శక్తి కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహే శ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బాలశక్తి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అనేక అంశాల పట్ల అవగాహన ఏర్పడుతుందని, ఆరోగ్య పరంగా, విద్య పరంగా చైతన్యవంతులు అవుతారని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్ గారు, ఇంచార్జి డీఈవో, లీడ్ బ్యాంక్ మేనే జర్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలి కులస్తులకు ఎస్టీ హోదా ఇవ్వాలి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

న్యూఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అటావలెను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలోని మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మాలి వర్గం వెనుకబడినదిగా, అసెంబ్లీ ఇప్పటికే తీర్మానం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలు సాధించాలి

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

సంపూర్ణత అభియాన్ లక్ష్యాలు ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి సాధించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సంపూర్ణత అభియాన్‌లో భాగంగా జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ విభాగం ఆస్పరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఏబీపీ)లో తిర్యాణి బ్లాక్‌ను జాతీయ స్థాయిలో ఐదో ర్యాంకు, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి ర్యాంకు సాధించడానికి కృషి చేసిన క్షేత్రస్థాయి కృషి చేసిన ప్రతి ఉద్యోగి, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తిగా బ్లాక్‌లను ఆకాంక్షత నుంచి అభివృద్ధి దిశలో తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలన్నారు. సంపూర్ణత అభియాన్ పథకం కింద వైద్య, విద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి, గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించాలని చెప్పారు.



విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు జారీ చేయడం తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీవో భిక్షపతిగౌడ్‌తో పాటు ఇతర అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.



## హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ ఇంట పెను విషాదం..!

టాలీవుడ్ నటి పాయల్ రాజ్ పుత్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె తండ్రి విమర్ కుమార్ రాజ్ పుత్ 67ఏళ్ల వయసులో కన్నుమూశారు. కొన్నాళ్లుగా క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన సోమవారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని పాయల్ ఈరోజు తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. తండ్రి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టింది. నాన్నా.. క్యాన్సర్ ను జయిస్తావని అనుకున్నాను. మీరు క్యాన్సర్ తో పోరాడడానికి కావాల్సిన మనోధైర్యాన్ని ఇవ్వడానికి నేను చేయాల్సింది అంతా చేశాను. కానీ మిమల్ని కాపాడుకునే పోరాటంలో నేను విజయం సాధించలేకపోయాను. క్షమించండి నాన్న! అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. పాయల్ పోస్ట్ చూసిన నెటిజన్లు, సినీ తారలు ఆమెకు ధైర్యం చెబుతూ కామెంట్లు పెడుతున్నారు.



## గులాబీ చీరలో మెరిసిపోతున్న సోనాలి!

వింటేజ్ బ్యూటీ సోనాలి బింద్రే 50 ఏళ్ళ వయసులో కూడా వావ్ అనిపించే అందాలతో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించింది. పింక్ శారీలో అందమైన చిరునవ్వుతో ఆకట్టుకుంటోంది. సోనాలీ బింద్రే ఒక్కప్పుడు టాలీవుడ్, బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించారు. తెలుగులో నాగార్జున, మహేష్ బాబు, చిరంజీవి వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ చేసుకున్నారు. కేరీర్ పీక్స్ లో ఉన్న సమయంలోనే ఆమె క్యాన్సర్ బారిన పడినట్లు తెలిసింది. 2018లో క్యాన్సర్ బారిన పడిన ఆమె మూడేళ్ళ పాటు క్యాన్సర్ తో పోరాడి జయించింది. 2021లో తిరిగి మళ్ళీ కొత్త జీవితాన్ని ప్రారంభించారు. సినీ ఇండస్ట్రీలో తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. ప్రస్తుతం సినిమాలు, టీవీ షోలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. ఇటీవలే విడుదలైన అభిషేక్ బచ్చన్ 'బీ హ్యాపీ' సినిమాలో క్యామియో అపియరెన్స్ తో ఆకట్టుకున్నారు. నెక్ట్ బాలీవుడ్ నటుడు అలీ ఫజల్ సరసన యాక్షన్ థ్రిల్లర్ లో కనిపించబోతున్నారు. తెలుగులో మురారి, మన్మధుడు, శంకర్ దాదా ఎంబీబీఎస్ సినిమాలు బింద్రేకు మంచి గుర్తింపు తెచ్చాయి. టీవీ షోలు, సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది సోనాలి. ఈమెకు ఇన్ స్టాగ్రామ్ లో 4 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు.



## గుర్రపు స్వారీలో బాంధవి శ్రీధర్ అందాలు..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన బాంధవి శ్రీధర్ గుర్రంపై రైడ్ చేస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. చెక్స్ టీ షర్ట్ వేసుకుని హాట్ అందాల్లో సూపర్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా బాంధవి శ్రీధర్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ. బాంధవి శ్రీధర్ నటితో పాటు మోడల్. మిస్టర్ పర్ఫెక్ట్, రభస, మొగుడు మూవీస్‌లో కనిపించిన బాంధవి శ్రీధర్. గుర్రపు స్వారీ ఫొటోల్లో బాంధవి శ్రీధర్. హాట్ లుక్స్‌లో సూపర్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు



## డ్రీమ్ రోల్ పై శృతి కామెంట్స్

నటుడన్న తర్వాత ఎవరికైనా కెరీర్లో ఫలానా క్యారెక్టర్ చేయాలని, ఫలానా వారితో కలిసి నటించాలని ఉంటుంది. ఎప్పటికైనా తమ కెరీర్లో అలాంటి పాత్ర చేయాలని వారు కోరుకుంటారు. ఎప్పుడెప్పుడు ఆ డ్రీమ్ రోల్ లో నటిస్తామా అని ఎంతగానో ఎదురు కూడా చూస్తుంటారు. అయితే ఒక్కొక్కరికి ఒక్కో డ్రీమ్ రోల్ ఉంటుంది. తాజాగా శృతి హాసన్ తన డ్రీమ్ రోల్ గురించి వెల్లడించారు. గత కొన్నేళ్లుగా శృతి హాసన్ పెద్దగా లైమ్ లైట్ లో లేకపోయారు. కానీ ఎప్పుడైతే ఆమెకు వరుస హిట్లు పడ్డాయో అవి ఆమె కెరీర్ ను ఒక్కసారిగా మళ్లీ బిజీగా మార్చాయి. వీర సింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్1 లాంటి సినిమాలతో భారీ హిట్లు అందుకున్న శృతి హాసన్ కు ఇప్పుడు తిరిగి భారీ ఆఫర్లొస్తున్నాయి. ప్రస్తుతం శృతి చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా కూలీ లో శృతి హాసన్ కీలక పాత్ర లో నటించారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా రిలీజ్ కానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో శృతి హాసన్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. ఇప్పటివరకు తాను కెరీర్ లో చేసిన ఛాలెంజింగ్ రోల్స్ లో కూలీ లోని పాత్ర కూడా ఒకటని వెల్లడించారు. ఇదే సందర్భంగా తన డ్రీమ్ రోల్ గురించి కూడా శృతి వెల్లడించారు. ఏదైనా సినిమాలో తాను మ్యూజీషియన్ పాత్రలో నటించాలని ఉన్నట్టు ఆసక్తిని వెల్లడించారు. మ్యూజిషియన్ క్యారెక్టర్ లో నటించడం తన చిరకాల కోరిక అని శృతి తెలిపారు. అయితే శృతి హాసన్ మల్టీ టాలెంటెడ్ అనే విషయం తెలిసిందే. ఆమె కేవలం నటి మాత్రమే కాదు, సింగర్, మ్యూజీషియన్ కూడా. కమల్ హాసన్ నటించిన ఈనాడు సినిమాకు శృతి హాసన్ సంగీతం అందిస్తూ తన కెరీర్ ను స్టార్ట్ చేశారనే విషయం తెలిసిందే. తన మొదటి కెరీర్ ను సిల్వర్ స్క్రీన్ పై చూపించాలని శృతి ఎంతో ఉవ్విళ్లూరుతున్నారు. మరి శృతి కోరిక ఎప్పుడు నెరవేరుతుందో చూడాలి.



## గ్రామాలను సందర్శిస్తూ వీపీవో
# విధానాన్ని అమలు చేయాలి
### నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్ష తన జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బంది ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల నమ్మకాన్ని పై మరింతగా పెంపొందించేందుకు పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో రాత్రి సమయాలలో ప్రతిష్టంగా పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలని, రాత్రి సమయాలలో వ్యాపార సముదాయాలు మూసి వేసే విధంగా చూడాలన్నారు. రానున్న గణపతి నవ రాత్రి ఉత్సవాలు మరియు పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. పోలీసులకు సంబంధించిన గ్రామాలలో ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గంజాయి మట్కా పేకాట లాంటివి నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విసిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ జరుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కష్టపడుతూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గంజాయి సేవించే వారిని పండించే వారిని రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న వర్తికల్ను ఖచ్చితంగా అమలు చేయడం వల్ల పోలీస్ స్టేషన్ నిర్వహణ సులువుతోందని సూచించారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా దర్యాప్తులను చేయాలని సూచించారు. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా డయల్ 100 మరియు బ్లూ కోర్టు సిబ్బందితో పర్యవేక్షించాలని సూచించారు. రౌడీ షీట్స్ మరియు సస్పెక్ట్ షీట్స్ నమోదైన వారిని తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు కోర్టులలో చార్జ్ షీట్ దాఖలు చేయవలసిన కేసుల వివరాలు క్షుణ్ణంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారితో అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్త వివరాల పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్ర వర్ధన్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటి కోర్, ఎన్ఐబి, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ కిందపడి
# మహిళ దుర్మరణం

**నెన్నెల, జూలై 30 (ప్రభాత సమాచారం)**



ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్పై నుండి అదుపుతప్పి పడిన ప్రమాదంలో నెన్నెల మండలం లంబడి తండా మన్నెగూడెం గ్రామానికి చెందిన ధరావత్ తులసి (32) మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నెన్నెల మండల కేంద్రంలో ఉన్న బ్యాంకు పని నిమిత్తం ఈ రోజు మండలంలోని ఖర్జీ నుండి బెల్లంపల్లి వైపు ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ పై ఎక్కి ఇంజన్ కు మధ్యలో ఉన్న రాడ్ పై నిలబడింది. నేన్నెలకు వెళ్తుండగా గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ట్రాక్టర్ అతివేగంగా నడపడంతో మహిళ ఎడమ పక్కన ట్రాలీ టైర్ కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. సమా చారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్ద వివరాలు సేకరించినట్లు తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు.

## కౌటాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్



**కౌటాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**
కౌటాల కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్గా సంతోష్ కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో చురుకుగా ఉండాలని సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పని చేస్తానని సీఐ తెలిపారు.

## ఆకట్టుకున్న ఆదివాసీ కళకారుల ఉత్పత్తుల ప్రదర్శన

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
నీతి ఆయోగ్ ఆకాంక్ష హాట్- వోకల్ ఫర్ లోకల్ పేరిట జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన స్థానిక ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంటుంది. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆదివాసీ కళాకారు లు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, జ్యూట్ బ్యాగులు తదితర వస్తువులను ఇందులో ప్రదర్శనకు ఉంచారు. ఆగస్టు 3 వరకు కొనసాగనున్న ప్రద ర్శనను కలెక్టర్ రాజర్షి షా బుధవారం ప్రారంభించారు. వివిధ స్టాల్ను సందర్శించారు. ఉత్పత్తుల తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. మన గ్రామీణ పారిశ్రామికులను ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జితేందర్, డీఆర్డీవో రవీందర్, నీతి ఆయోగ్ ప్రతినిధి రాహుల్, పాల్గొన్నారు.







## అరుదైన పుట్టగొడుగులు

**కాగజ్నగర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
కాగజ్నగర్ రేంజ్ వేంపల్లి అడవుల్లో నీలి, ఆరెంజ్, పసుపు రంగుల అరుదైన పుట్టగొడుగులు కనిపించాయి. స్కై బ్లూ, ఓంపా లోటస్ లేరియస్, ఫీల్డ్ లేడీ వెదురు రకాలుగా గుర్తించబడిన ఈ పుట్ట గొడుగులను ఎఫ్ఎవో సుశాంత్, ఫీల్డ్ బయాలజిస్ట్ రాజేశ్ కెమెరాల్లో బంధించారు. ఇవి తెలంగాణలోని జీవవైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తాయని, వీటిని రక్షించాల్సిన అవసరం ఉందని సుశాంత్ బుధవారం పేర్కొన్నారు. సాధారణంగా ఇవి ఆహారానికి పనికిరావని తెలిపారు.

## బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

**ఆసిఫాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
బిజెపితోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం తన నివాసంలో ఆసిఫాబాద్ మండలం బూరుగుడా గ్రామానికి చెందిన 100 మంది ఆయన సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్పష్టం చేశారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు అత్యధికంగా కేంద్రం నిధులతోనే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీని సంస్థగతంగా బలోపేతం ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపక్, జయరాజ్, సుగుణాకర్, ప్రసాద్ గౌడ్, ప్రహ్లాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**బోథ్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందేలా కృషి జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లపులా నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కేసీఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని అన్నారు. పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బీఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని, ఎన్నడు లేని విధంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, పోడు భూముల, ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభవనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని డంబికాలు పలుకుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి పాల్గొన్నారు.



## జీవో 49 రద్దుకు
# రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి
### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ప్రాంతాల్లోని 339 గ్రామాలను టైగర్ రిజర్వ్గా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 49ను రద్దు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. విషయాన్ని బుధ వారం ఆయన పార్లమెంట్ సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్థానిక గిరిజనులు, గిరిజనేతరుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. ఈ నిరసనల కారణంగా తెలంగాణ ప్రభుత్వం జీవో అమలును తాత్కాలికంగా నిలిపివేసిం దని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోకుండా, ఈ జీవో కేంద్రం జారీ చేసిందని తప్పుదారి పట్టించేం దుకు ప్రయత్నం చేస్తుందన్నారు. బాధిత గ్రామాల ప్రజల హక్కులు, జీవనోపాధిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి జీవోను పూర్తిగా ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.



## పాము కాటుతో బాలుడు మృతి

**రెబ్బెన, జూలై 30 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడ గ్రామానికి చెందిన మొగిలి శ్యామ్ అనే నాలుగేళ్ల బాలుడు మంగళవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేసిందని తెలిపారు. తల్లిదండ్రులు గమనించి వెంటనే స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యులు పరిరక్షించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల రెఫర్ చేశారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## బావిలో పడి వృద్ధుడి మృతి

**లక్షెట్టిపేట, జూలై 30 (ప్రభాత సమాచారం)**



మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలకు చెందిన గారిగే రాజలింగు(76) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు ఇంటి సమీపంలోని బావిలో పడి మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతునికి వయస్సు పైబడడంతో మతిస్థిమితం సరిగ్గా లేదు అని అంతేకాకుండా గత 4 నెలల నుండి మూర్ఛ వ్యాధితో అవస్థపడగా ఆసుపత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కాకపోవడంతో ఈనెల 29న మధ్యాహ్నం ఇంటినుండి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో బుధవారం బావిలో శవంగా కనిపించగా కుటుంబ సభ్యులు గుర్తించి బావి దగ్గరకు వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడిచనిపోయినట్లు మృతుని కూతురు పద్మ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గొల్లవాగు ప్రాజెక్టులో వ్యక్తి మృతదేహం

**భీమారం, జూలై 30 (ప్రభాత సమాచారం)**



భీమారం మండలం గొల్లవాగు ప్రాజెక్టు సమీపంలో రాజులగుట్ట వద్ద ఓ వ్యక్తి మృతదేహాన్ని బుధవారం పశువులకాపరిగుర్తించి పోలీసులకు సమాచారం అందిం చారు. స్థానిక ఎస్సై శ్వేత పరిశీలించి విచారణ చేపట్టారు. చెన్నూర్ మండలం కిష్టంపేటకు చెందిన భీమిని లక్ష్మణ్ గుర్తించారు. మృతదే హం కుళ్లిపోవడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వ హించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు

## హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది జైలు

**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

హత్యాయత్నం కేసులో నిందితు డికి యేడాది జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి కే.ప్రభాకరరావు తీర్పునిచ్చారు. లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన సిందే రాహుల్కు అదే గ్రామా నికి చెందిన ముర్కుటే సాయినాథ్కు మధ్య తరచూ ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో 2023 సెప్టెంబర్ 7న ఉదయం సాయినాథ్ కొడవలితో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదైంది. కోర్టు డ్యూటీ అధికారి రవీందర్ పది మంది సాక్షులను కోర్టులో హాజరుపర్చగా, పీపీ రహీమ్ నేరం రుజువు చేశారు. సాయినాథ్కు జైలు శిక్ష,జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

# రిమ్స్‌లో విషాదం.. వైద్య విద్యార్థి ఆత్మహత్య

- హాస్టల్ గదిలో ఉరి వేసుకున్న రాజస్థాన్ మెడికో
- విషాదంలో తోటి విద్యార్థులు
- ఆత్మహత్యపై కమిటీ వేసి విచారణ
- రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్
- విద్యార్థి ఆత్మహత్యత చేసుకోవడం బాధాకరం
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్, జూలై 30 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన సాహిల్ చౌదరి (19) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం గదిలో ఒక్కడే ఉన్న సాహిల్ చౌదరి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రూములో ఉండే మిగతా స్నేహితులు వచ్చి సాహిల్‌ను పిలిచినా పలకకపోవడంతో తలుపు తీసే ప్రయత్నం చేశారు. తెర్చుకోకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే తోటి విద్యార్థులు ఆయనను రిమ్స్‌కు తరలించారు. విద్యార్థిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పోలీసులు హాస్టల్‌కు చేరుకొని వివరాలు సేకరించారు. రిమ్స్ అధ్యాపకులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఆత్మహత్యగల కారణాలు తెలుసు కుంటామని రిమ్స్ డైరెక్టర్ తెలిపారు. పోలీసులు విద్యార్థి సెల్ ఫోన్ ను పరిశీలిస్తున్నారు. కాగా, ఆగస్టు రెండు నుంచి ఎంబీబీఎస్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంతలో ఇలా జరుగడటంతో మెడికల్ కాలేజీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**రిమ్స్‌లో రాజస్థాన్ విద్యార్థి ఆత్మహత్య.. కారణం ఇదేనా..?**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సాహిల్ చౌదరి అనే విద్యార్థి మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అయితే పరీక్షలు దగ్గర పడుతున్న కారణంగా ఆందోళనకు గురవుతున్నాడని... పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తోటి విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారం రిమ్స్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. విషయం తెలిసిన వెంటనే రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ హాస్టల్ కు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**'మెడికో ఆత్మహత్య ఘటన బాధాకరం'**

ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న సాహిల్ చౌదరి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం రిమ్స్ ఆస్పత్రిలో సాహిల్ మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగ్జామ్ షెడ్యూల్ ముందు రావడంతో సాహిల్ ఆందోళన చెందేవాడని తోటి విద్యార్థులు తెలిపారన్నారు. డైరెక్టర్ జైసింగ్, తోటి వైద్య విద్యార్థులున్నారు.





## విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి



**రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రజా, విద్యార్థి సంఘాల డిమాండ్**

**కుటుంబ సభ్యులతో రాస్తారోకో - ఇరువర్గాల చర్చలతో ఆందోళన విరమణ**

**మంచిర్యాల, జూలై 30 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల మిమ్స్ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ క్యాంపస్, హాస్టల్ భవనం పై నుంచి పడి మృతి చెందిన కొత్తపల్లి సహస్ర (18) అనే ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదుట నిరసన తెలిపి.. అనంతరం ఐబీ చౌరస్తాలోని ప్రధాన రహదారి వద్దకు చేరుకొని రాస్తారోకో చేశారు. విద్యార్థిని మృతికి కారణమైన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, కళాశాల భవనాన్ని సీజ్ చేయాలని, కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2 గంటలకుపైగా ధర్నా చేయడంతో ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులతో చర్చలు జరుపుతూ మరో వైపు ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు. న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుక్కూర్చున్నారు. చివరకు యాజమాన్యం దిగివచ్చి చర్చలు జరిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఆందోళన విరమించారు. విద్యార్థిని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

**ముథోల్, జూలై 30 (ప్రభాత సమాచారం)**



భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వివాహిత పెంబోళ్ల ప్రియాంక (23) మంగళవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముత్తన్నతో చుచుంద్ గ్రామానికి చెందిన ప్రియాంకకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. ముత్తన్న కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య ఫోన్ ఎక్కువగా వినియోగిస్తుండడంతో ముత్తన్న మంగళవారం మందలించి బయటకు వెళ్లిపోయాడు. క్షణికావేశానికిలోనైన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య వేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని భైంసా ఏరియాస్పత్రికి తరలించారు. మృతురాలి భర్త ముత్తన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరు పిల్లలున్నారు.

## వాంకిడిలో లారీ డీజిల్ చోరీ

**వాంకిడి, జూలై 30 (ప్రభాత సమాచారం)**

మండలంలోని టోల్ గేట్ వద్ద ఆగి ఉన్న లారీ నుంచి సుమారు 70 లీటర్లు డీజిల్ దొంగతనం జరిగింది. ఈ విషయాన్నీ బుధవారం ఉదయం లారీ డ్రైవర్లు వాంకిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు టోల్ గేట్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలు దర్యాప్తు కోసం పరిశీలిస్తున్నారు.

# సైబర్ క్రైం ముఠా పట్టివేత

- 250 సిమ్‌కార్డులతో ప్రత్యేక డివైజ్
- ఆంధ్రప్రదేశ్ నుంచి సిమ్‌ల కొనుగోలు
- వివరాలు వెల్లడించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్



**జన్నారం, జూలై 30 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నా రంలో భారీ సైబర్ క్రైంకు పాల్ప డుతున్న ముఠాలోని నిందితులను మంచిర్యాల పో లీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం తన కార్యాలయంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ వివరాలు వెల్లడించారు. మంచి ర్యాల, రామగుండం పోలీసు కమిషనర్, టీజీసీఎస్‌బీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ రామగుండం పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి సైబర్ ఫైనాన్షియల్ ఫ్రాడ్ సెంట ర్‌ను పట్టుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంద్రప్రదేశ్‌కు చెందిన యాంద్రపు కామేశ్, జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెం దిన బాపు బాపయ్య, బాపు మధూకర్, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన బొట్ల రాజేశ్, ఆంధ్రప్రదేశ్‌కు వేదాంతపూర గ్రామానికి చెందిన సాయిక్రిష్ణ అలియాస్ జాక్ కలిసి మంచిర్యాల జిల్లా జన్నారంలో ఒక ప్రత్యేక డివైజ్ ద్వారా 250 సిమ్‌లతో ప్రత్యేక సెటప్‌ను బోడ ప్రభాకర్ ఇంట్లో ఏర్పాటు చేసుకున్నారు. 45 రోజుల నుంచి రోజుకు 12వేల మందికి చొప్పున కాల్స్ చేస్తూ సైబర్ క్రైంకు పాల్ప డ్డారు. ఈ సిమ్‌లను ఆంధ్రప్రదేశ్‌లోని మన్యం జిల్లాకు చెం దిన ఓ వక్తి వద్ద నాలుగు లక్షల రూపాయలకు కొనుగోలు చేశారు. జాక్ అనే వ్యక్తి దీనిలో ప్రదాన నిందితుడు. కాంబోడియాలో ఉంటున్న జాక్ ఆం్యర?ధప్రదేశ్‌కు చెందిన కామేశ్‌తో పరిచయం చేసుకొన్నారు. సైబర్ క్రైం కోసం ఒక గ్రామాన్ని ఎంచుకొని ప్రత్యేక సెటప్‌లో సుమారు 260 సిమ్‌కార్డులు, యుఎస్‌బీ కేబుల్, డీలింగ్ పోర్టర్‌లు ఒకే సమయంలో 200 సిమ్‌లను ఆపరేటింగ్ చేసే డివైజ్ ఏర్పాటు చేసుకున్నారు. దీనినుంచి పలువురికి కాల్ చేస్తూ సైబర్ క్రైంకు పాల్పడ్డారు. పూర్తి దర్యాప్తు అనంతరం సైబర్‌క్రైంకు ఎంత మంది బాధితులు ఉన్నారనే విషయాన్ని వెల్లడిస్తామని ఈ సందర్భంగా డీసీపీ తెలిపారు. వారి అకౌంట్లు పూర్తి దర్యాప్తు అనంతరం ఎంత మేరకు మోసం జరిగిందనే విషయాన్ని వెల్లడిస్తామన్నారు. ఒకే టవర్ నుంచి వేల కాల్స్ వెళ్లడం వల్ల టెలీకమ్యూనికేషన్ అధికారులు రామగుండం పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆపరేషన్ నిర్వహించామన్నారు. ప్రధాన నిందితుడు జాక్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఆపరే షన్‌లో మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, సైబర్ క్రైం డీఎస్పీ వెంకటరమణారెడ్డి, సీఐ రమణమూర్తి, టెలీకమ్యూనికే షన్ డైరెక్టర్ జనరల్ అనురాగ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డులే ప్రామాణికం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వస్తాయి
- అర్హులైన వారికి అందరికి ప్రభుత్వ పథకాలు
- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ఖానాపూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలి పారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్ మాజీద్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్‌ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం తెస్తాం

**మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్**



**శ్రీరాంపూర్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం శ్రీరాం పూర్‌లో విలేకరులతో ఆయన మా ట్లాడుతూ సింగరేణి కార్మికులపై కేసీ ఆర్‌కున్న ప్రేమాభిమానాలతోనే ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా 20 వేల మందికి కారుణ్య ఉద్యోగులు ఇచ్చారని, ఈ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యూనియన్‌లో కొంత ఇబ్బందులు ఏర్పడినప్పటికీ కేసీఆర్ మార్గదర్శనంలో కేటీఆర్ మార్పులు తీసుకొచ్చి ప్రక్షాళన చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే తనకు టీబీజీకేఎస్ ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారన్నారు. త్వరలోనే సింగరేణిలో సమావేశం నిర్వహిస్తామని, బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు బడికెల సంపత్, మాజీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, గడ్డం వెంకట్‌రెడ్డి, పానుగంటి వినయ్, సాల్మాన్ పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ అడవుల్లో అరుదైన మొక్కలు

**పెంచికల్‌పేట్, జూలై 30 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ అటవీ ప్రాంతంలో అరు దైన కీటక ఆహార మొక్కలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఇది డ్రోసెరా బర్మనీ రకం వృక్ష జాతికి చెందిన మొక్క అని వృక్ష శాస్త్ర నిపు ణులు చెబుతున్నారు. ఈ మొక్కల ఆకులపై ఉండే వెంట్రుకల లాంటి నిర్మాణాలు జిగురును స్రవిస్తాయని, పురుగులు వాలగానే మొక్కలు వా టిని బంధించి వాటిని తిని జీర్ణం చేసుకుంటున్నాయని, ఇలాంటి మొక్క జిల్లా అటవీలో కనిపించడం ప్రత్యేకమని ఎస్ఆర్‌వో అనిల్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే గతంలోనూ నిర్మల్ జిల్లా బాసర గోదావరి సమీపంలోనూ ఇటువంటి మొక్కలను గుర్తించారు. పుష్కరాల సమయంలో ఆఫ్రికా నుం చి వచ్చిన వారు ఈ మొక్కలకు సంబంధించిన విత్తనాలు అక్కడ వేసి ఉంటారని, భారీ వరదలకు ఈ మొక్కలు కనిపించకుండా పోయాయి.

